

డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీనివాస్‌రెడ్డికి ధ్రువపత్రం అందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- డీసీసీబీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు

నల్లగొండ, జులై 1: రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర సహకార కార్యాలయంలో కొత్త డీసీసీబీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డీసీసీబీ అధ్యక్షుడిగా కుంభం శ్రీనివాస్‌రెడ్డికి రైతులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రైతు రాజ్యం స్థాపించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. డీసీసీబీ ద్వారా గతంలో వెయ్యికోట్ల విద్యా రుణాలు ఇచ్చారని, ఇప్పుడు దానిని అధిగమించాలని సూచించారు. ఆగస్టు 15 నుంచి రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం ఆదేశించారని, రాష్ట్రంలో రూ.32వేల కోట్ల రైతు రుణమాఫీ చేయనున్నామని అన్నారు. వచ్చే నాలుగున్నరేళ్లలో రైతులకు అండగా ఉంటామన్నారు. అనంతరం డీసీసీబీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. జిల్లా మంత్రుల సహకారంతో రైతులకు సేవలందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ అధ్యక్షుడు బొల్ల వెంకట్రెడ్డి, డీసీసీబీ సీఈఓ శంకర్రావు, ఎన్నికల నిర్వహకులు, డీసీఓ కిరణ్‌కుమార్, పాశం సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా అధ్యక్షుడి ఎన్నిక

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్‌గా మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు చైర్మన్‌గా పనిచేసిన గొంగిడి మహేందర్ రెడ్డిపై గత నెల 28న పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో డీసీఓ ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా సోమవారం స్థానిక డీసీసీబీ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక జరిగింది. మొత్తం 19 మంది డైరెక్టర్లకు గాను 15 మంది హాజరయ్యారు. కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్ ప్రకటించారు. అనంతరం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు.

బీట్‌మార్కెట్‌లో సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

నల్లగొండ రూరల్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీట్ మార్కెట్‌లో రూ.3 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సబ్‌స్టేషన్‌తో 15 వేల కుటుంబాలు లోఓల్టేజీ సమస్యను అధిగమిస్తాయన్నారు. రెండు నెలల్లో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఇంజినీర్లను ఆదేశించారు. రాబోయే రోజుల్లో పట్టణంలో మరో మూడు సబ్‌స్టేషన్లకు ప్రతిపాదనలు సిద్ధి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ కాలనీ వద్ద అన్ని వసుతులతో మల్టీ పర్పస్ హాస్టల్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్రమోహన్, ఆర్డీఓ రవి పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రజావాణి నిర్వహించాలి

- 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

నార్కట్‌పల్లి, జూలై 1 : ప్రజా సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారం కావాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజల నుంచి వచ్చిన సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, అందుకే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగించినట్లు తెలిపారు. వచ్చే సోమవారం నుంచి జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందన్నారు. విద్య, వైద్యం అత్యవసర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో 15 రోజుల్లో ఫిర్యాదులు పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయికి రావాలని సూచించారు. భూములు, ధరణికి సంబంధించిన ఫిర్యాదులు మండల స్థాయిలోనే సమర్పించాలని సూచించారు. సోమవారం 16 రెవెన్యూ, మరో 16 ఇతర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : పూర్ణచందర్

మిర్యాలగూడ/మాడ్గులపల్లి : ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పూర్ణచందర్ ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడ, మాడ్గులపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజావాణిలో ముఖ్యంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్యారోగ్యశాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయని, ఆయా శాఖల అధికారులు గ్రామస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. చిన్న సమస్యలకు సైతం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రాకుండా మండలాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలోనే పరిష్కరించాలన్నారు. మిర్యాలగూడ మండలంలోని మొత్తం 22 దరఖాస్తులు, దామరచర్ల మండలంలో 36 దరఖాస్తులు, వేములపల్లిలో 27, అడవిదేవులపల్లిలో 107, మాడ్గులపల్లిలో ఐదు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, తాసీల్దార్ హరిబాబు, స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, మాడ్గులపల్లిలో ఎంపీడీఓ తిరుమలస్వామి, తాసీల్దార్ పద్మ, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

తిప్పర్తి/త్రిపురారం : గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు ఆదేశించారు. సోమవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో, త్రిపురారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు వానకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి భూమన్న, తాసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ జానయ్య, త్రిపురారంలో ఎంపీడీఓ విజయకుమారి, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, తాసీల్దార్ గాజుల ప్రమీల, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ప్రజావాణిలో ఫిర్యాదులను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నకిరేకల్ నియోజకవర్గంలో 150 దరఖాస్తులు

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవ్గ పరిధిలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 150 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నార్కట్‌పల్లిలో కలెక్టర్ నారాయణరెడ్డి, కట్టంగూర్, కేతేపల్లిలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, నకిరేకల్, చిట్యాల మండలాల్లో ప్రత్యేకాధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నకిరేకల్‌లో 45, నార్కట్‌పల్లిలో 32, కట్టంగూర్‌లో 22, కేతేపల్లిలో 19, చిట్యాలలో 32 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రయాల్లో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, మండలాల ప్రత్యేకాధికారులు విజయేందర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య, తాసీల్దార్లు మధుసూదన్‌రెడ్డి, జమీరుద్దిన్, కృష్ణ, ఎంపీడీఓలు పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రావు, జయలక్ష్మి, కట్టంగూర్ డిప్యూటీ తాసీల్దార్ సుకన్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి : అదనపుకలెక్టర్ శ్రీనివాస్

తిరుమలగిరి(సాగర్), జూలై 1: ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జేసీ శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న ధరణి, భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మండల స్థాయిలో పరిష్కారం కాని దరఖాస్తులను జిల్లా అధికారులకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, ఎంపీడీఓ రమేశ్, తాసీల్దార్ నాగమణి, ఎంపీఓ భిక్షం, అధికారులు పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 16 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ రామయ్య తెలిపారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలపైనే దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఏఓ అమర్, ఏపీఎం హరి, సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ జి.చిన్న మునయ్య తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో..

కొండమల్లేపల్లి : దేవరకొండ నియోజకవర్గంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దేవరకొండ మండలంలో 116, కొండమల్లేపలి 60, చందంపేట 251, నేరేడుగొమ్ములో 102, గుండ్లపల్లి 63, చింతపల్లి 83, పీఏపల్లి మండలంలో 42 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు రాంరెడ్డి, లక్ష్మి, ప్రత్యేకాధికారులు ఎస్.ద్వారక, సక్కుబాయి, తాసీల్దార్లు అనూరాధ, విజయ్‌కుమార్, శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

సాగర్ నియోజకవర్గంలో..

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనుముల మండలంలో 29, త్రిపురారంలో 35, నిడమనూరులో 48, పెద్దవూరలో 35, తిరుమలగిరి సాగర్‌లో 8, గుర్రంపోడు మండలంలోలో 42 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, తాసీల్దార్లు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని బాధితుల నుంచి దరకాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

తిప్పర్తి : ప్రజావాణిలో పాల్గొని మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణ చందర్‌రావు

కట్టంగూరు : ప్రజావాణి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు

బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా ఇలియాస్‌ఖాన్

ఇలియాస్‌ఖాన్‌కు నియామకపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జూలై 1: మిర్యాలగూడ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా మహమ్మద్ ఇలియాస్‌ఖాన్ ఎన్నికయ్యారు. సోమవారం పట్టణంలోని రెడ్డికాలనీలోగల పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల సమావేశంలో 23వ వార్డు కౌన్సిలర్ ఇలియాస్‌ఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భాస్కర్‌రావు ఆయనకు నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఇలియాస్‌ఖాన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అన్న భీమోజు నాగార్జునాచారి, కౌన్సిలర్లు బల్లెం దేవకమ్మాఅయోధ్య, తలకోల సుజాత, మాలోతు రాణి, కుర్ర చైతన్య, సాధినేని శ్రీనివాస్‌రావు, తిరమలగిరి స్వర్ణలతావజ్రం, రమావత్ కమిలీభీమ్లానాయక్, నాయకులు తలకోల శ్రీధర్‌రెడ్డి, బొడ్డు నందకిశోర్, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, షోయబ్, లక్ష్మయ్య, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై లాయర్ల నిరసన

నిరసన తెలుపుతున్న లాయర్లు

రామగిరి, జూలై 1: మూడు కొత్త క్రిమినల్ చట్టాల అమలును వాయి దా వేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్టు ఎదుట లాయర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య, నల్లగొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిరి లింగయ్యగౌడ్ మాట్లాడుతూ కొత్త చట్టాల వల్ల విచారణలో జాప్యం జరుగుతుందని, మానవుడి ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త క్రిమినల్ చట్టాల వల్ల న్యాయవ్యవస్థపై ప్రతికూల ప్రభావం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్‌డీ జమీల్, డి. నర్సాజీ, సంపత్ కుమార్, ఎండీ. నజీరొద్దీన్, మామిడి బాలయ్య, ప్రమీల, గుర్రం వెంకటరెడ్డి భువనగిరి రవి, లింగస్వామి, ఎండీ రైముద్దీన్, కార్తీక్, అజ్మీర్ ఖాన్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయం మేరకే రైతుబంధు

- జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్

నిడమనూరు : మాట్లాడుతున్న డీసీఓ కిరణ్‌కుమార్

నిడమనూరు, జూలై 1 : రైతుల అభిప్రాయం మేరకే రైతుబంధు అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని జిల్లా సహకార అధికారి ఆర్. కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని నిడమనూరు పీఏసీఎస్‌లో డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు వెల్లడించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అనంతరం రైతుల అభిప్రాయాలు సేకరించారు. సమావేశంలో అనుముల అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళీచారి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ తరుణ్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సిరిగిరి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి బుచ్చాల జానయ్య గౌడ్, డైరెక్టర్లు గడ్డం గోవింద్‌రెడ్డి, దోరేపల్లి జయమ్మ, చింతరెడ్డి భాస్కర్ రెడ్డి, భాగ్యమ్మ, ఏఓ కృష్ణయ్య పాల్గొన్నారు.

కొత్తపల్లిలో సమావేశం

హాలియా : మండలంలోని కొత్తపల్లి సహకార సంఘం కార్యాలయంలో రైతు భరోసాపై ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలు సేకరించారు. సంఘం చైర్మన్ రిక్కల మధుసూధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళి, ఆడిటర్ తావు సరిత, ఏఈఓ సత్యనారాయణ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడెం, మర్రిగూడ సహకార సంఘం కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశాల్లో రైతుభరోసాపై రైతుల అభిప్రాయాలు సేకరించారు. రైతుల అభిప్రాయాలు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఏడీఏ ఎల్లయ్య తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, ఏఓ హేమలత,ఏఈఓలు, సింగిల్‌విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

నూతన నేర న్యాయ చట్టాలతో కేసుల దర్యాప్తు వేగవంతం

- ఎస్పీ శరత్‌చంద్రపవార్

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, జూలై 1 : దేశ వ్యాప్తంగా సోమవారం నుంచి అమలుల్లోకి వచ్చిన కొత్త చట్టాలతో మరింత వేగవంతంగా కేసులు దర్యాప్తు చేసి బాధితులకు సత్వర న్యాయం చేయవచ్చని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. నూతన చట్టాలపై జిల్లా పోలీస్ ట్రైనింగ్ కేంద్రంలో శిక్షణ ఇచ్చిన అనంతరం మాట్లాడారు. భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు-2023 అమలులోకి వచ్చినట్లు తెలిపారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియంపైన ఇప్పటికే జిల్లాలోని పోలీసు అదికారులకు, సిబ్బందికి విడుతలవారీగా శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. కొత్త చట్టాల ద్వారా మహిళలకు పూర్తి రక్షణ కల్పించారన్నారు.

పోలీస్ గ్రీవేన్స్ డేలో ఫిర్యాదుల స్వీకరణ

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 35 మంది బాధితులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

ఇరిగేషన్ సీఈగా నాగేశ్వరరావుకు అదనపు బాధ్యతలు

నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఈఈ మల్లికార్జునరావు, ఏఈలు

నందికొండ, జూలై 1 : నందికొండ హిల్‌కాలనీలోని ఎన్నెస్పీ కార్యాలయంలో ఎస్ఈగా పని చేస్తున్న నాగేశ్వర్‌రావుకు ఇరిగేషన్ సీఈగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఈ అజయ్‌కుమార్ విదేశీ పర్యటనలో ఉన్నందున నాగేశ్వర్‌రావుకు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. సీఈ నాగేశ్వర్‌రావును ఎన్నెస్పీ ఈఈ మల్లిఖార్జున, ఏఈలు కృష్ణయ్య, సత్యనారాయణ, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

వేములపల్లి, జూలై 1: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ఆయన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీలు చైతన్య, పల్లా వీరయ్య, మాతంగి చంటి, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పలు పాఠశాలల సందర్శన

మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉర్దూ మీడియం పాఠశాలతోపాటు భవిత కేంద్రాన్ని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు అంగన్‌వాడీల వినతి

చిట్యాల, జూలై 1 : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి చిట్యాల మండల అంగన్‌వాడీ టీచర్లు సోమవారం వినతిపత్రం అందజేశారు. నకిరేకల్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మేరకు విన్నవించారు. ప్రైవేటు స్కూళ్లలో ప్రీప్రైమరీని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని కోరారు. కార్యక్రమంలో దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, ధనమ్మ, లలిత, నాగరాణి, జ్యోతి, జానకమ్మ పాల్గొన్నారు.

ఊకొండి పాల సొసైటీ అధ్యక్షురాలిగా జయమ్మ

మునుగోడు, జూలై1: మండలంలోని ఊకొండి పాలసొసైటీ అధ్యక్షురాలిగా కమ్మంపాటి జయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన సొసైటీ సమావేశంలో ఆమెను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫఖూళ సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

హనుమాన్ ఆలయం వద్ద దుకాణాల కోసం 3న వేలం

చిట్యాల, జూలై 1 : మండలంలోని వెల్మిన్‌నేడు ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజా సామగ్రి విక్రయించటానికి, కొబ్బరి చిప్పలు ఏరేందుకు హక్కుల కోసం ఈ నెల 3న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మూడు సార్లు వేలం నిర్వహించినప్పటికీ సరైన ధర రాకపోవటంతో వాయిదా వేసినట్లు చెప్పారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని కోరారు .

కోడి పందెం ఆడుతున్న ముగ్గురి అరెస్ట్

మిర్యాలగూడ, జూలై 1: మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ శివారులో సోమవారం కోడి పందెం ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు దాడి చేసిన వెంటనే కొందరు పారిపోతుండగా వెంబడించి కటారి గోపీకృష్ణ, మానిపాటి సుంకయ్య, ఎస్‌కే. బడేసాహెబ్‌లను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపారు. వారి వద్ద నుంచి ఒక కోడి పుంజు, నాలుగు మొబైల్ ఫోన్లు, నాలుగు బైక్‌లు, ఒక ఆటో, రూ.2900 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఆకారం వాసికి మలేషియా అవార్డు

శాలిగౌరారం, జూలై 1: మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు సుంకరి ఆనంద్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఎన్ఆర్ఐ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ మలేషియా వారు అవార్డును అందించారు. ఆదివారం మలేషియా తెలుగు అకాడమి సుందర ప్రాంగణంలో ఆనంద్‌కు కీర్తిరత్న పురస్కారాన్ని అందించారు. పురస్కారాన్ని అందుకున్న ఆనంద్‌ను స్థానికులు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న ఆనంద్

అటవీ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి

మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే బాలూనాయక్ వినతి

మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జూలై 1 : చందంపేట, నేరేడుగొమ్ము మండలాల పరిధిలోని గ్రామాల్లో అటవీ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌తో కలిసి స్థానిక నాయకులు సోమవారం రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించారు, అటవీ భూములు సాగు చేసుకుంటున్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో నేరేడుగొమ్ము ఎంపీపీ బిక్కునాయక్, నాయకులు దొంతినేని వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, గోవిందు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి